Regd. No. H/NL 18

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 25-8-1978




జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 49 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 34

మీ గృహ నిర్మాణమునకు, వర్క్ షాపుల అవసరములకు కావల్సిన అన్నిరకముల ఇనుప సామాన్లకొరకు సంప్రదించండి.

రామా స్టీల్స్

ఫోను 2017

హోల్ సేల్ ధరలా మర్యంతు

సిమ్లా హోటల్ ప్రక్కన

ట్రంకురోడ్డు - నెల్లూరు

# స్పీకరుమీద విసుర్లు- మంత్రులమీద ఆరోపణలు!



అసెంబ్లీ స్పీకర్
కొండయ్య చౌదరి

## ఇందిరాగాంధి రాక: 28 తేది



శ్రీమతి ఇందిరాగాంధి 28 తేది మధ్యాహ్నం 1-15 గంటలకు వాకాడు వస్తున్నారు.

జిల్లాలో ఆమె పర్యటన కార్యక్రమం ఇదీ- 28 తేదీ ఉదయం 6-30 గంటలకు మద్రాసునుంచి బయల్దేరి, నగరి, సత్యవేడు మీదుగా మధ్యాహ్నం 11-15గంటలకు సూళ్ళూరుపేట చేర్తారు. అక్కడ సభ వగైరాలు పూర్తయిన తర్వాత నాయుడుపేటమీదుగా వాకాడుకు 1-15కు చేరుకుంటారు.

వాకాడులో ఇందిరాగాంధీ తొలుత విద్యానగర్ కళాశాలను చూస్తారు; తర్వాత వాకాడు సంస్థలను సందర్శించి, 3-30 గంటలకు బహిరంగసభలో ఉపన్యసిస్తారు. సాయంత్రం 5-30 గంటలదాకా వాకాడులోనేవుండి, తర్వాత కాళహస్తికి 6-30 కు; అక్కణ్ణుంచి రాత్రి 8-30 కు తిరుమల.

ఇందిరాగాంధీకో ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి, రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి, సహకార మంత్రి శ్రీ ఎజా. అమరనాథ్ రెడ్డి, మైనారిటీ సేవల మంత్రి శ్రీ సి. దాస్ తదితరులు వస్తున్నారు.

గతవారంలో జరిగిన శాసనసభల కాంగ్రెస్‌పార్టీ సమావేశంలో స్పీకరుమీద విసుర్లు, మంత్రులమీద వచ్చిన ఆరోపణలు రాజధాని రాజకీయ వర్గాలలో ప్రముఖ చర్చనీయాంశంగావుంది. అంతేకాదు పార్టీలోని విషయాలను నిర్భయంగా, నిష్పక్షపాతంగా చర్చించే స్వేచ్ఛను సభ్యులకు కల్గించిన పార్టీ నాయకుడు, ముఖ్యమంత్రి డాక్టరు చెన్నారెడ్డిని కొనియాడుతున్నారు.

ఇదివరకు పార్టీ సమావేశాలు జరగడమే అరుదు. ఒకవేళ జరిగినా ముఖ్యమంత్రిని, ఇతర మంత్రులను స్తోత్రం చేయడంతప్ప, మనసువిప్పి మాట్లాడడం వుండేదికాదు చెన్నారెడ్డిగారి నాయకత్వంలో ఆ పద్ధతి మారిపోయింది. పార్టీ సమావేశాలు తరచు జరుగుతున్నాయి. జరగడమే కాదు, సభ్యులు నిర్మొగమోటంగా, నిష్కర్షగా మాట్లాడే అవకాశం ఇవ్వబడుతున్నది. అంటే చెన్నారెడ్డిగారు పార్టీ సమావేశాలకు సార్థకత చేకూరస్తున్నారన్నమాట అందుకు ఆయన్ను అభినందించి తీరాలి.

మొన్నటి పార్టీ సమావేశంలో పేరు పెట్టి స్పీకరు శ్రీ దివి కొండయ్యచౌదరి మీద సభ్యులు, ముఖ్యంగా ఆ జిల్లావారు విరుచుకపడ్డారు. ఆయన పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. జిల్లాలో ఆయన సాహచర్యం, ఆయన ఆదరణ ఇందిరా కాంగ్రెస్ వ్యతిరేకులకే లభిస్తున్నదని, ఆయన పార్టీ వ్యతిరేకులు

** మా ప్రత్యేక విలేఖరి **

ఏర్పాటుచేసే సభలకు హాజరవుతున్నారని, పార్టీ శాసనసభ్యులను బహిరంగంగా విమర్శిస్తున్నారని సభ్యులు కొండయ్యచౌదరి గారిమీద ఆరోపించారు. ఒక నియోజక వర్గంలో ఆ శాసనసభ్యుణ్ణి పేరుతో పేర్కొంటూ, అతన్ని ఎన్నుకోవడం ద్వారా ఆ నియోజకవర్గం ప్రజలు తప్పు చేశారని అన్నాడట. కొందరైతే, మువ్వురు ఇద్దరు మంత్రులూ తన అడుపాజ్ఞల్లో వున్నారని కొండయ్యచౌదరిగారు చెప్పుకుంటు న్నట్లుగా అన్నారు. మొత్తానికి పార్టీ సమావేశంలో స్పీకరుగారిని అనాదర్యంగా పీకి పిదిలించిపారేశారనుకోండి!

మంత్రుల్లో, ముఖ్యంగా ఆ జిల్లా మంత్రుల్లో కొండయ్యచౌదరిగారిపట్ల తీవ్రమైన అసంతృప్తి, వ్యతిరేకత ద్యోతకమవుతుంది. నిత్యపాలనలో ఆ జిల్లాకు సంబంధించి ఆయన జోక్యం ఎక్కువగా వుంటున్నదని వారి అసంతృప్తి ఇక శాసనసభలో గొడవ నిత్యం వుండనేవుంది. స్పీకరు పదవికి కొన్ని ప్రత్యేకమైన అర్హతలు కావాలి. శాంతం, సమదృష్టి, సమయస్ఫూర్తి, నేర్పు, ఓర్పు కావాలి, కొండయ్య చౌదరి గారికి చదువు, సేవ వగైరా అర్హతలు పరిపూర్ణంగావున్నాయి.

-కొరవ 12వ పేజీలో

షికారుగా రండి...

షోకు, షోకైన

మా "టెరీ-షో" కు

GRAVIERA, GWALIOR ETC.,

TRUNK ROAD - NELLORE.

# కొత్తగా 60 పంచాయితీలు

జిల్లాలో గ్రామపంచాయితీల ఏర్పాటు (రెవిన్యూ శాఖ ద్వారా). చివరి సరిహద్దుల వల్ల ఇప్పటివరకు కొత్తగా మొత్తం 60 పంచాయితీలు ఏర్పడ్డాయి; ఈ ఏర్పాటు ఇంకా జరుగుతూంది. ఈ నెలాఖరుదాకా జరుగ వచ్చునని అంటున్నారు. తాలూకా వారీగా కొత్తగా ఏర్పడిన పంచాయితీల పేర్లు దిగువ ఇస్తున్నాము. బ్రాకెట్లలో ఇవ్వబడింది పూర్వం కలిసివుండిన పంచాయితీ పేరు–

**నెల్లూరు తాలూకా**

కొమ్మలపూడి (దేవరపాలెం), జంగం వారిపాలెం (కొత్తపాలెం), ఒడిపెలపాలెం (కాకుపల్లి బిట్ I), అక్కపాలెం (కోట పల్లిగూడూరు బిట్ I, II), మనుమూరు వారిపాలెం (పైనంపురం), రామురుపాలెం (గంగపట్నం)

**కోవూరు తాలూకా**

వాగాలగుంట (రేబాల), జక్లోపాలెం (వేగూరు), కమ్మపాలెం, దక్షిణపాలెం వారి (బొద్దువారిపాలెం), చిన్న (చండి గుంట), కదకలూరు (దగదర్తి), చవటి పుత్తేరు (ఉలగుంటపాలెం).

**ఆత్మకూరు తాలూకా**

మతపల్లి బోడిపాడు (చేజర్ల), వెన్న వాడ (పడకండ్ల), ఊర్పుకంభంపాడు, ఎనమదల (కోటతీర్థం), వెంగలపాడు (నేదురుపల్లి), మండాలపల్లి (ముస్తాపురం), అప్పలపాడు (వరికుంటపాడు), ఓగులాయపల్లి (పాతపాడు).

> **నెల్లూరు జిల్లాలో**
> **పంచాయితీల**
> **ఏర్పాటు**

**ఉదయగిరి తాలూకా**

తిమ్మారెడ్డిపల్లి (రామాపురం), గొట్టి గుండాలపాళెం (గొట్టిగుండాల), చేబిరెడ్డి పల్లి, దేవరాయసూరాయపల్లి, దేవమ్మ చెరువు (సింగారెడ్డిపల్లి), మహమ్మదా పురం (గాంచెరువు),

**వెంకటగిరి తాలూకా**

అముదూరు (తిక్కంపాడు), నంగవరం (చిలమనూరు), నడింపల్లి (దండవోలు), పాన్తకావేరి, పాకపూడి (గొట్టి కాడు), శ్రీపురం (మాటుమడుగు), తిమ్మాటికం ద్రిగ (చిగురుపాడు), సిద్దవరం (పాలం కోట), చిన్నన్నపేట, ఉప్పరపల్లె (కల వలపూడి), మాచవరం, తిరుమలపూడి, ముమ్మాయపాళెం (కుందం), నాగటూరు (దావలపల్లి), పొతనాళపాడు మోపూరు), భైరవరం (అత్తివరం), నిండలి (కడగుంట), పంబలి (యాత

–కొరవ 11వ పేజీలో


# మీరు వడ్డీ చెల్లించే బాధ్యతగలవారా?

## మీరు

వ్యక్తి లేదా హిందూ అవిభక్త కుటుంబం కానట్టయితే ఒక ఆర్థికసంవత్సరంలో ఒక రెసిడెంట్ వ్యక్తికి (సెక్యూరిటీలమీద వడ్డీగాక ఇతరము) వెయ్యిరూపాయలకుమించిన వడ్డినిచెల్లిస్తున్నట్లయితే-

**చట్టరీత్యా నిర్దిష్టంగా మినహాయింపు లభించివుండకపోతే-**

**ఆదాయం పన్ను చట్టప్రకారం ఈవిధంగాచేయాలి.**

చెల్లింపుపొందేవారి ఖాతాకు వడ్డీని జమకట్టేప్పుడు లేదా వడ్డీని వారికి చెల్లించేప్పుడు, ఏదిముందైతే అప్పుడు నిర్ణీతరేటుప్రకారం **పన్నును రాబట్టండి.**

ఈవిధంగా పన్ను రాబట్టిన నెలముగిసిన "వారం రోజుల్లోగా" రాబట్టిన పన్నును కేంద్రప్రభుత్వ ఖాతాకు జమకట్టండి. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏకార్యాలయంలోగాని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రభుత్వ లావాదేవీలు చూస్తున్న దాని సబ్సిడీలు లేదా ఆ యా చోట్ల పన్నుచెల్లింపును స్వీకరించే అధికారాన్నిపొందిన నిర్దిష్ట పబ్లిక్ రంగం బ్యాంక్ శాఖలోగాని, ఆదాయంపన్ను కార్యాలయంనుండి లభించే తగిన చలాను ఫారముద్వారా పన్ను జమకట్టాలి.

అయినప్పటికీ, మీరు ఏదయినా వ్యాపారము లేదా వృత్తిలోవుండి ఖాతా ముగిసేనాటికి చెల్లింపు పొందేవారికి వడ్డీని మీ పుస్తకాల్లో జమకడుతూవుంటే, ఆవిధంగా వడ్డీనుండి రాబట్టిన పన్ను మీ ఖాతా ముగిసిననెలనుండి రెండునెలలకాలంలో మీరు కేంద్రప్రభుత్వానికి జమకట్టవచ్చు.

చెల్లింపు పొందేవారికి వడ్డీ చెల్లింపునుండి లేదా వారిఖాతాకు జమకట్టడంనుండి రాబట్టిన పన్ను గురించి నిర్ణీతఫారములో (నం. 19ఎ) వారికి ఒక సర్టిఫికేట్ ఇవ్వండి.

ప్రతి మూడునెలలకొకసారి అంటే జులై 15, అక్టోబరు 15, జనవరి 15 ఏప్రెల్ 15 నాటికి ఆ ముందు మూడునెలలకాలంలో మీరు రాబట్టిన పన్నుకు సంబంధించి నిర్ణీతఫారములో (నం. 36ఎ) మీ ఐ. టి. ఓ. కు స్టేట్‌మెంటు పంపండి.

**పన్నులు సరిగా చెల్లించండి - దేశాన్ని శక్తివంతం చేయండి**

జారీచేసినవారు:

**డైరెక్టర్ ఆఫ్ ఇన్స్‌పెక్షన్**
(రిసర్చ్, స్టాటిస్టిక్స్ అండ్ పబ్లికేషన్)
**ఇన్‌కంటాక్స్ డిపార్టుమెంట్**
న్యూఢిల్లీ-110 001.

davp 78/153


# మాటకచేరి

## ఆధునిక చారిత్రక పరిశోధన సామాజికప్రయోజనకరంగా సాగాలి!

**—హిస్టరీ కాంగ్రెస్‌లో ప్రొఫెసర్ గోపాల్**

"మన ఇంట్లో పుట్టి పెరిగి పెద్దదైన హిస్టరీకాంగ్రెస్సనే కన్యను సర్కారుజిల్లాలకు కాళ్ళుకడిగి కన్యాదానం చేసి వస్తున్నాం"—ఈ నెల 12, 13 తేదుల్లో విజయవాడ కె. బి. ఎన్ కళాశాలలో జరిగిన ఆం. ప్ర. హిస్టరీకాంగ్రెస్ తృతీయ సమావేశాలకు వెళ్ళివచ్చిన ఒకానొక ఔత్సాహిక చరిత్ర పరిశోధకుడు ఈ కాలమిస్టువద్ద వెళ్ళబోసుకున్న గోడు ఇది. నిజమే; 1976లో కావలిలో పుట్టింది ఈ హిస్టరీ కాంగ్రెసు. దానికి పురుడుపోసింది, నామాత్రమావడి కాపాడింది మన జిల్లాలోని కొద్దిమంది చరిత్ర పరిశోధకులు. ఆటుతర్వాత వరసగా రెండు సమావేశాలు సర్కారు జిల్లాల్లో జరిగినంతమాత్రాన కొంప మునిగిపోయిందేమీ లేదు. ఆ సమావేశాలు ఏటా రాష్ట్రంలో ఎక్కడో ఒక చోట జరిగితీరాలి; క్రమక్రమంగా రాష్ట్రమంతా వ్యాపించాలికూడా! ఒక్కనెల్లూరికే పరిమితం కావాలని ఎవరూ కోరుకోరు; ఆ సంకుచితమైన దృష్టితో దాన్ని స్థాపించలేదు. కానీ మనస్సుకు కాస్త బాధ కల్గించే విషయమేమిటంటే, ఆ సంస్థ స్థాపకులని చెప్పదగిన వారికి ఇప్పుడు అందులో పెద్దస్థానమంటూ లేకపోవడం. మొన్న విజయవాడలో జరిగిన ఎన్నికల్లో నెల్లూరుజిల్లా ప్రతినిధులంటూ ఇద్దరి పేర్లు ఇరికించారుగానీ, వారికిచ్చినవి అనామక స్థానాలే!

సరే, అదిపోనివ్వండి; ఇదేమీ సామ్రాజ్యంకాదు, ఎవరూ ఏలుకోడానికి. ఎవరు సమర్థంగా నిర్వహిస్తే వారి చేతుల్లో వుంటుంది సంస్థ. ఇంతకూ చెప్పొచ్చింది అదికాదు. స్వర్గీయ నేలటూరు వెంకటరమణయ్య పేర ఏర్పాటైన మూడవహిస్టరీ కాంగ్రెసనమావేశాలకు ఆక్కడక్కడ లోపులాగ న్యాయం సమీక్షించుకుందాం. పాల్గొన్న తక్కువ వందమంది పరిశోధకులు హాజరైన ఆ సమావేశాల్లో దాదాపు డెబ్బైకు పైగా చారిత్రకపరిశోధనావ్యాసాలు చదివారు. అవన్నీ ఒకెత్తు, తొలిరోజున జవహర్‌లాల్‌నెహ్రూ యూనివర్శిటీ ప్రొఫెసర్

**** 'గోపి' ****

శ్రీ సర్వేపల్లి గోపాల్ చేసిన ప్రారంభోపన్యాసం ఒక్కటే ఒకఎత్తు. ఈ సమావేశాలంతటికీ అది మకుటాయమానమని చెప్పవచ్చు. అసలు గోపాల్‌గారి వల్లనే ఆ సమావేశాలకు అంతటి విశిష్టత, గంభీరత్వం వచ్చాయి. "హిస్టరీ కాంగ్రెసు ప్రైస్ ఎస్ గోపాల్ — మామూలు క్లాస్‌రూం" అని ఒక ప్రతినిధి చేసిన వ్యాఖ్యలో చమత్కారం ఎంతవున్నదో నిజమూ అంతేవుంది.

ఈ ముప్పయేళ్ళలో చరిత్రపట్ల మన అవగాహన క్రమంగా మారిపోయిందంటారు ప్రొఫెసర్ గోపాల్. మునుపటి మాదిరి ఇప్పుడు చరిత్రకారులు "తారీఖులు దస్తావేజులు, ఆ రాణీ ప్రేమపురాణం, ఈ ముట్టడికైన ఖర్చులు" లెక్కవెయ్యడంలేదు; రాజవంశాలను గూర్చి చెప్పడమూలేదు. నేటి పరిశోధకులు చరిత్రనొక సామాజిక శాస్త్రంగా పరిగణిస్తూ, సమాజ పరిణామ క్రమాన్ని విశ్లేషిస్తూ వ్యాఖ్యానిస్తున్నారు; చరిత్ర పునాదులను స్పృశిస్తున్నారు.

–కొరవ 8వ పేజీలో


# సంకరజొన్న విత్తనములు

నాణ్యతకు, నమ్మకమునకు పేరెన్నికగన్న

**సి. యస్. హెచ్-1 మరియు**

**సి. యస్. హెచ్-5**

క్రొత్త హైబ్రిడ్ సర్టిఫైడ్ విత్తనములు

మావద్ద సరసమైన ధరలకు లభించగలవు.

వలయువారు దిగువ అడ్రసుదారులను సంప్రదించండి

ఉత్సాహముగల డీలర్లకు అత్యధిక కమీషన్‌తోపాటు అదనపువసతులు

— ఇట్లు —

**సదరన్ సీడ్సు కార్పొరేషన్**

16/609.2, బృందావనం

నెల్లూరు-524001 (ఆం. ప్ర.)

గ్రామ్స్: కామధేను ఫోన్: 1499.

